విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 13, ఏప్రిల్ 2023

## టీడీపీ నాయకుడికి పరామర్శ

**విశాలాంధ్ర-రాప్తాడు:** మండలంలోని హంపాపురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మండల బోయ నాగరాజు అనారోగ్యానికి గురై బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మాజీ మంత్రి పరిటాల సునీత బుధవారం అక్కడికి వెళ్లి పరామర్శించారు. తమవంతు నాగు కుటుంభానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గజ్జల నారాయణస్వామి, హంపాపురం నాగరాజు, సోంభాస్కర్ తదితరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధం

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ఉరవకొండ మండలం నేరమెట్ల గ్రామానికి చెందిన సంజీవరెడ్డి అనే రైతుకి చెందిన మొక్కజొన్న పంట బుధవారం

అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైంది. ఈ సంఘటనపై రైతు మాట్లాడుతూ తాను రెండున్నర ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశానని, పంట మొత్తం కూడా కాపు పూర్తి అయిందని, మిషన్ దొరకకపోవడంతో పంట తొలగించడం ఆలస్యం అయ్యిందని, అయితే అనుకోకుండా చేతికొచ్చిన పంట పూర్తిగా దగ్ధమైందన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా? ఎవరన్నా నిప్పు పెట్టారా తనకు తెలియదు అన్నారు. రెండు లక్షల రూపాయల పంట అగ్నికి ఆహుతి అయిందని తన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ యోగేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదంలో పంట నష్టపోయిన రైతును ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. అలాగే పంట ఏ విధంగా అగ్నికి ఆహుతి అయిందో కూడా పోలీసులు దర్యాప్తు చేయాలని ఆయన పేర్కొన్నారు.

## వృక్ష సంపదను కాపాడుకుందాం

**విశాలాంధ్ర- బుక్కరాయసముద్రం:** వృక్ష సంపద కాపాడుకుందాం.. మానవాళ్ళ ప్రగతికి మెట్లు అని శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల డీన్ బి. రవీంద్రనాథ రెడ్డి పేర్కొ న్నారు. బుధవారం కళాశాల, ఆచార్య ఎన్జీ రంగారావు వ్యవ సాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ఎం.బి. పల్లి గ్రామలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్ మాట్లాడుతూ.. సమాజ అభ్యున్నతకు సేవ స్ఫూర్తితో విద్యార్థులు ముందడుగు వేయాలన్నారు. గ్రామీణ ప్రజల చైతన్య వికాసానికి నాంది పలకాలని సూచించారు.గ్రామ సర్పంచ్ సూర్యనారాయణ విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమా ?

### ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.గోవిందు

**విశాలాంధ్ర-గుంతకల్లు :** అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమా ని వైసిపి నాయకులకు సీపీఐ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి సవాల్ చేశారు. బుధవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి మాట్లాడుతూ మా పార్టీ జగదీష్ మొన్న ప్రెస్ మీట్ లో లోకేష్ పాదయాత్ర స్థానికంగా ఎమ్మెల్యేలపై ఉన్న అసంతృప్తిని బహిరంగంగా చెప్పిందే చెప్పారని.జిల్లాలో ఎమ్మెల్యేల అవినీతిపై ధర్మవరం, రాప్తాడు నియోజికవర్గం ప్రజలు పడుతున్న బాధలన్నీ లోకేష్ దగ్గర మొరపెట్టుకుంటే అదే విషయమే చెప్పడం జరిగిందన్నారు. జరిగిన విషయాలపై మా పార్టి రాష్ట్ర నాయకుడు మాట్లాడితే గమనించ కుండా మాజి చేర్మన్ రామలింగప్ప భుజాలు తట్టుకొని మా పార్టి సీపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ని ఆరోపణ చేయడం తగదన్నారు. సిపిఐ రామకృష్ణ పై మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల వారికి శ్రమజీవులు ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా ఎగురుతూనే ఉంటావని దాన్ని ఏ పార్టీ గాని అడ్డుకోలేదని హెచ్చరించారు.ఇంటింకి స్టిక్కర్ లు అంటిస్తుంటే ప్రజలు పీకేస్తున్నారని చెప్తున్నారని జగదీష్ ని విమర్శించారు.అది నిజమే కదా అని అన్నారు. వైయస్సార్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు వేస్తుంటే ప్రజలే తీసేస్తున్నారని జరిగిందే చెప్పడం జరిగిందన్నారు. గుంతకల్లులో జరుగుతున్న అవినీతిపైన గాని ఎప్పుడైనా మాట్లాడామా అన్నారు.గుంతకల్లులో చాలా అవినీతి జరుగుతుందని పేరు చెప్పం గాని కొంతమంది వైయస్సార్ పార్టీ నాయకులు భూకబ్జాదారులుగా అయినారని అన్నారు.ధోని ముక్కల రోడ్లో ప్లాట్లను మూడు లక్షలకు, నాలుగు లక్షలకు అమ్ముకుంటూ గత ప్రభుత్వంలో ఇచ్చిన ఫ్లాట్లను లాక్కొని అమ్ముకొని సొమ్ము చేసుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు.రామలింగప్ప ఇసుక మాఫియా గురించి మాట్లాడినాడని ఇసుక మాఫియా చేయడం లేద, మట్టి మాఫియా కూడా విపరీతంగా పెరిగిపోయిందని ప్రశ్నించారు. ఇవన్నీ జరుగుతున్న గుంతకల్లు లో ఉన్న పరిశ్రమలు సిపిఐ పార్టి నుంచి పోయినాయని చెప్పారు. ఆ విషయాలు కూడా వెనక్కి తీసుకోవాలని ప్రశ్నించారు. మీ ప్రభుత్వంలో గత నాలుగు సంవత్సరాల నుండి కియా కార్ల పరిశ్రమ అనుబంధ సంస్థలైన దాదాపుగా ఉన్నటువంటి సంస్థలు వైసిపి నాయకులకు భయపడి ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని ప్రశ్నించారు.ఇది నిజం కాదా అని ప్రశ్నించారు. జాకీ పరిశ్రమ రాప్తాడు నియోజకవర్గం లో కాంపౌండ్ వాల్ కట్టి దాదాపు 3000 మందికి ఉపాధి కల్పించే పారిశ్రామను గత ప్రభుత్వం పూనుకుంటే మీ పార్టీ వాళ్లే లంచాలు అడిగి బెదిరించి వెనక్కి పంపించిన వారు మీ పార్టీ వారు కాదని ప్రశ్నించారు. పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చింది దాంట్లో ప్రధానమైన వారు మీ పార్టీ వారే అని ప్రశ్నించారు.అమర్ రాజ సంస్థ చిత్తూరు జిల్లాలో కొన్ని వేల మంది ఉద్యోగాలు ఇస్తున్న ఫ్యాక్టరీ అలాంటి ఫ్యాక్టరీవారిని వైసీపీ నాయకులు బెదిరించి తెలంగాణ రాష్ట్రానికి తరలిపోయే విధంగా చేసింది మీరు కాదని ప్రశ్నించారు. ఇవన్నీ తెలుసుకోకుండా లోకేష్ పాదయాత్ర విషయంపై మాట్లాడినందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడిన ప్రజా సమస్యల పైన ఖండించేది సిపిఐ పార్టీ అని తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తున్నాం మీరు తప్పుని స్వీకరించి తప్పులు సరిదిద్దుకొని మేము చేస్తిన్న ఆరోపణల పైన నిజా నిజాలు తెలుసుకొని మీరు కరెక్టుగా ఉండాలని ప్రశ్నించారు.తప్పులు మీరు చేసి మాపైన నిందలు వేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. రాష్ట్ర లో పూర్తిగా జరుగుతున్న అవినీతిలో ఇసుక మాఫియా గాని ,మద్యం మాఫియా గాని,మట్టి మాఫియా గాని మీ పార్టీ వాళు చేస్తున్నారని వీటన్నిటిపై రాష్ట్రంలోని సిపిఐ పార్టీ ఖండిస్తూనే ఉందని ప్రశ్నించారు.గత ప్రభుత్వం తాహసిల్దార్ వనజాక్షి ఇసుక దానిపై మాట్లాడారు. తెలుగుదేశం ఎమ్మెల్యే చింతలేని ప్రభాకర్ దాడి చేస్తే మా రాష్ట్ర పార్టి అప్పుడే ఖండించిందని మీరు ఆ పేపర్ తేది చూసుకొని తెలుసుకోవాలని అన్నారు. ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్నా కూడా ప్రజా వ్యతిరేకతకు పాల్పడితే మా పార్టీ నిరంతరం ఖండిస్తాదని హెచ్చారించారు. ప్రజా ఉద్యమాలపైనే మా పార్టి ఉంటుందని తెలిపారు.మీ పార్టీ వచ్చిన తర్వాత కొంతమంది వైఎస్ఆర్ పార్టీ నాయకులు సైకిల్ కూడా లేని వాళ్ళు ఈ రోజు ఇనోవా కారులో తిరుగుతున్నారని రెండు మూడు కోట్ల బిల్డింగు కట్టిస్తున్నారని ఇంత జరుగుతున్నా గుంతకల్లులో ఏరోజైనా ప్రశ్నించామని తెలిపారు.అది నిజం కాదా అని ప్రశ్నించారు. వైయస్సార్ పార్టీ నాయకులు ఇదే అవినీతి పని మీదే ఉన్నారని సొంత బిల్డింగులు కట్టుకునేందుకు,లక్షల లక్షలు విలువగల వాహనాల్లో తిరిగేందుకు అవినీతి కి పాల్పడుతున్నారని అన్నారు. మా రాష్ట్ర పార్టీ జగదీష్ ని తెలుగుదేశం పార్టీ ఏజెంట్ అని అంటారా మీరు మీరు అనేదాంట్లో కోట్ల కుంభకోణం జరిగిందని దానిపైన కూడా తీవ్రంగా ఖండించినమని ధర్నాలు చేసినామని అన్నారు. ఏ పార్టీలకి మేము తొత్తులు కాదు ఏ పార్టీకి మేము ఏజెంట్లు కాదు ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వం పైన ప్రజా వ్యతిరేక ఉద్యమాలు చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని దాన్ని మీరు గుర్తించి నిజా నిజాలు తెలుసుకొని భవిష్యత్తులో మాట్లాడాలని గీతాఉపదేశం చెశారు. అనవసరంగా మాట్లాడితే మేము కూడా రంగంలోకి దిగి మీ అవినీతి పైన బహిరంగ చర్చకు పిలిచేందుకు సిద్ధంగా ఉన్నామని సవాల్ చేశారు.భవిష్యత్తులో పొరపాటున ఇలాంటి మాటలు మాట్లాడకూడదని వైయస్సార్ పార్టీ వాళ్లకు హెచ్చరించారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామి మాట్లాడుతూ... ఏపీ రాష్ట్రంలో నవరత్నాలు తప్ప రోడ్లు గాని కాలువ గాని సర్పంచులకు నిధులు గాని ఇలా అనేకమైన సమస్యలు ఉన్నాయని అన్నారు.అందుకోసమే మాట్లాడాల్సి వచ్చిందని అన్నారు.అదేవిధంగా సచివాలయంలో ఉన్నటువంటి వాలంటీర్లు మా వైఎస్ఆర్సిపి కార్యకర్తలేనని స్వయాన ఒక మినిస్టర్ బహిరంగ సభల్లో చెప్పారని తెలిపారు.ఈ పథకాలు సిపిఐ కుటుంబాలకు చేరటం లేదా అని విమర్శించారు.సిపిఐ పార్టీ కుటుంబానికి వాళ్లలో ఉన్న ఓటర్స్ లకు అర్హులు అయితే ఆ పథకాలు అందుతాయి ఏదో స్వయానా వైయస్సార్ పార్టీ నాయకులు జేబులో నుండి ఇస్తున్నట్లుగా మాట్లాడీతున్నారని ఇది చాలా సిగ్గుచేటని విమర్శించారు.గుంతకల్లులో పారిశ్రమల విషయానికొస్తే స్పిన్నింగ్ మిల్లు, స్లీపర్ ఫ్యాక్టరీ, సబ్బుల ఫ్యాక్టరీ మొదలగు పరిశ్రమలు సిపిఐ పార్టీ నుండే మూతపడ్డాయని వీటి పైన నేను స్లీపర్ ఫ్యాక్టరీ వర్కర్ గా 1986 నుండి మూతపడేంతవరకు పనిచేశానని ఆ సందర్భంలో సబ్బుల ఫ్యాక్టరీ మూతపడిన స్పిన్నింగ్ మిల్లు వీటన్నిటి విషయాలపైన ఒక కార్మిక నాయకుడిగా నాకు అవగాహన ఉందని వీటి పైన ఏ రోజైనా సరే బహిరంగ చర్చలకి నేను సిద్ధమని అన్నారు. మరి వీటితోపాటు భారత రాజ్యాంగాన్ని లెక్కించినటువంటి అంబేద్కర్ కార్మికుల గురించి కూడా వారి సంక్షేమాన్ని గురించి రాశాడని అన్నారు. పరిపాలనలో కార్మికుల కోసం కార్మిక శాఖ మినిస్టర్లను ఏర్పాటు చేశాడని ఆ శాఖలో దినసరి వేతనాలను బట్టి ఆ పరిస్థితిని బట్టి కనీస వేతనం ప్రకటిస్తారు. అదేవిధంగా కనీస వేతనం కూడా కార్మికులకు రావలసిన హక్కులను కూడా ఆ శాఖలో లిఖించబడిందని తెలిపారు. సిపిఐ ఎర్రజెండాగా ఆ కోర్కెలు తీర్చమని అనేక ఉద్యమాలు చేస్తున్నామని ఆ విధంగా అడిగితే కూడా కొన్ని కారణాలవల్ల పారిశ్రమలు మూతపడితే సిపిఐ ఎర్ర జెండా మీద రుద్దడం సరైంది కాదని హెచ్చరించారు. ఈరోజు మీ పార్టీకి సంబంధించిన వైయస్సార్ కార్మిక సంఘం వీటిపైనే కొట్లాడుతుందని కార్మిక హక్కుల గురించే పోరాడుతుందని అన్నారు. పదివేలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని కాని అదనంగా డిమాండ్ చేస్తుంటే తప్పే అన్నారు.మేం కనీస వేతనం చట్టం ఏదైతే ప్రకటించిందో వాటినే డిమాండ్ చేస్తూ కోరుతున్నామని అధికంగా కోరడం లేదని అన్నారు. ఇది మీరు గమనించాలని వేతనాలు అడగమడే తప్ప లేకుంటే నేరమా అని ప్రశ్నించారు. కార్మికుల పైన అంత ప్రేమ ఉంటే ఈరోజు వాసవి ఫ్యాక్టరీలో రోజుకు అక్కడున్న కాఫీ పొడి ఫ్యాక్టరీ కూడా 10 గంటల నుండి 12 గంటల వరకు పని చేయించుకుంటున్నారని మీకు చేతనైతే మీరు అక్కడ ఎనిమిది గంటలసేపు పని చేయించగలరని ప్రశ్నించారు. పోనీ ఎన్ని గంటల పని దినాలు ఉండాలని ఏ పత్రికలలోనైనా ప్రకటన ఇచ్చారా అని ప్రశ్నించారు.కార్మిక సమస్యల పైన అనేక ఉద్యమాలు చేశామని ఆ యాజమాన్యం కార్మిక ఐక్యతను చీల్చేసిందని అన్నారు. దీన్ని మీరు కూడా గమనించి ఎనిమిది గంటలు పనిని చేయించే విధంగా మీ పార్టీ కూడా కార్మిక పక్షపార్టీగా అనిపించుకోండని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ మండల పట్టణ సహాయ కార్యదర్శులు ఎస్ఎండి గౌస్, రామాంజనేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్పీగా బాధ్యతల స్వీకరణ

**విశాలాంధ్రబ్యూరో-అనంతపురం:** అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా కె.శ్రీనివాసరావు ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే... జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టడం ఇదే తొలిసారి. జిల్లాలోని సమస్యలపై అవగాహన చేసుకోవాల్సి ఉంది. ప్రధానంగా శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తాం. చట్టబద్ధంగా, న్యాయంగా వ్యవహరిస్తాం. సామాన్యులకు పూర్తి స్థాయి అందుబాటులో పోలీసులు ఉండేలా చర్యలు తీసుకుంటాం. జిల్లా ప్రశాంతంగా ఉంచేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకారం తీసుకుంటాం. జిల్లా యంత్రాంగం, పోలీసు సిబ్బందిని సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల కోసం జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాం. ఈ వేసవిని దృష్టిలో ఉంచుకుని విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బంది పడకుండా వారికి కళ్లజోడు, హ్యాండ్ గ్లవ్స్, క్యాప్స్, వాటర్ బాటిళ్లు, తదితర సురక్షిత వస్తువులు కల్గిన కిట్లను సిద్ధం చేయాలని బాధ్యతలు స్వీకరించిన తక్షణమే ఎస్పీ అదనపు ఎస్పీకు సూచించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఎ.హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్క దాడిలో బాలుడికి గాయాలు

**విశాలాంధ్ర-ఉరవకొండ:** మండల పరిధిలోని లత్తవరం తండా గ్రామానికి చెందిన సుంకే నాయక్ (4) అనే బాలుడిని వీధి కుక్క తీవ్రంగా గాయ పరిచింది. గాయపడిన బాలుడిని హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వ ఆసు పత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై బాలుడు తల్లి దండ్రులు మాట్లాడుతూ బుధవారం బాలుడు ఇంటి సమీపంలో ఆడుతుండగా వీధి కుక్క ఒక్కసారిగా బాలుడిపై దాడి చేసి గాయపరచందని పేర్కొన్నారు.

## విపత్కర పరిస్థితుల్లో ధైర్యాన్ని కోల్పోరాదు

**విశాలాంధ్ర- బుక్కరాయసముద్రం :** విపత్కర పరిస్థితుల్లో యువత ధైర్యాన్ని కోల్పరాదు అని ఎస్కేయూ క్రీడా క్రీడా సెక్రెటరీ జెస్సీ పేర్కొన్నారు. బుధవారం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ఉమెన్స్ ఆధ్వర్యంలో ఆత్మ పరిరక్షణపై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య మూర్తి రావు ఖోకాలే మాట్లాడుతూ.. ఆపద సమయంలో యువత ఆత్మ పరిరక్షణకు చేయవలసిన పనులు, సమయస్ఫూర్తి, సాంకేతిక విజ్ఞానాన్ని అనుసరించటం అంశాలపై సంక్షిప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం రమేష్ నాయుడు, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా" సురేంద్ర నాయుడు , కన్వీనర్ డా" మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'మహిళా సాధికారిక' పుస్తకం ఆవిష్కరణ

**విశాలాంధ్ర-బుక్కరాయసముద్రం:** ఎస్కేయూ విశ్వవిద్యాలయ గ్రామీణ అభివృద్ధి , సామాజిక కృషి విభాగ ప్రొఫెసర్ మునినారాయణప్ప, అకాడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ అగ్రహారం రామలింగయ్య రచించిన పుస్తకాన్ని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి పరిపాలన భవనంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. గ్రామీణ అభివృద్ధిలో మహిళ పాత్ర, అభివృద్ధి ,సంక్షేమం మొదలగు అంశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రారు ప్రొ లక్ష్మయ్య, పరీక్షల విభాగం డైరెక్టర్ జీవి రమణ,, డాక్టర్ ఫిరోజ్ బాబు, డాక్టర్ చాగంటి రామిరెడ్డి, పుస్తక రచయితలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**విశాలాంధ్ర-తాడిపత్రి:** మృతుని కుటుంబానికి ఎన్నారై కిరణ్ కుమార్ ఆర్థిక సహాయం అందించినట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు మైదుకూరు ఆంజనేయులు

చెప్పారు. బుధవారము అందులో భాగంగానే పట్టణానికి చెందిన పత్రికా విలేకరి ఈశ్వరయ్య కుమారుడు దేవశంకర్ (వాలంటీర్) గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఈ విషయం తెలుసుకున్న ఎన్నారై కిరణ్ కుమార్ తన వంతు సహాయంగా నాయనమ్మ నల్లమ్మకి 5వేలు రూపాయలు అందిచారు. బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మండల శివ, నందగోపాలు , కంబగిరి పాల్గొన్నారు.

# 14 నుంచి ప్రచార ఆందోళనలు

**విశాలాంధ్ర-యాడికి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాష్ట్రంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. యాడికి మండల కేంద్రంలోని జూటూరు మహమ్మద్ రఫీ నివాసంలో ఏర్పాటుచేసిన సిపిఐ జనరల్ బాడీ సమావేశం తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు , ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ హాజరయ్యారు . ఈ సమావేశంలో ముందుగా దివంగత సిపిఐ నాయకులు కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి , సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్ , కేశవరాయుని పేట రామిరెడ్డి , కొట్టాలపల్లి మల్లారెడ్డి , మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ భారతదేశాన్ని తిరుగమనం వైపు తీసుకు పోతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం కు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉన్న జగన్ ప్రభుత్వం ఏమాత్రం అభివృద్ధి లేని అప్పుల రాష్ట్రంగా తయారుచేసిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మోడీ హటావో దేశ్ కి బచావో , జగన్ కి హటావో ఏపీకి బచావో నినాదాలతో ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు జరిగే పాదయాత్రలో గ్రామ గ్రామానికి వెళ్లి ప్రతి ఒక్కరిని చైతన్య పరుస్తామన్నారు. ఈ పాదయాత్రలో కార్యకర్తలు , ప్రజా సంఘాలు , కార్మికులు , ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు . అదేవిధంగా ఎంతోమంది పోరాటయోధుల త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందని మూడు లక్షల కోట్లు చేసే ఉక్కు పరిశ్రమను 30 వేల కోట్లకే ఆదాని కంపెనీలకు విక్రయించాలని చూస్తుందని బిజెపి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు . విశాఖ ఉక్కు కోసం సంవత్సరం కాలంగా ఉద్యమం జరుగుతోనే ఉందని వైసిపి ప్రభుత్వ పతనానికి ఇదే ఆరంభమని హెచ్చరించారు . రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దళితులు , మైనారిటీల పట్ల చిన్న చూపు చూస్తుందని తద్వారా వారిపై దాడులు విపరీతంగా పెరిగాయని అసహనం వ్యక్తం చేశారు . రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ఎస్సీ ఎస్టీ బీసీల మైనార్టీల సంక్షేమ పథకాలు సక్రమంగా అమలుపరచకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి పట్ల నిర్లక్ష్యం వయిస్తుందన్నారు .బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీలు అమలు చేయలేదని విమర్శించారు . పోలవరం ప్రాజెక్టు పనులు ముందుకు కదలడం లేదు, రాజధాని సంగతిని పూర్తిగా విస్మరించిందన్నారు , రాష్ట్రానికి ప్రత్యేక హోదా విజన హామీలు నెరవేర్చడం లేదన్నారు , నిరుపేద బడుగు బలహీన వర్గాలను వైసీపీ ప్రభుత్వం అణిచివేసే ధోరణితో నిరంకుశ పాలన కొనసాగిస్తుందని సరైన గుణపాఠం చెప్తామని సి జాఫర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి , గిరిజన సమైక్య రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు , తాడిపత్రి మండల కార్యదర్శి నాగ రంగయ్య , రైతు సంఘం నాయకులు శ్రీరాములు , ఓబిరెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు జూటూరు మహమ్మద్ రఫీ , గరిడీ శివన్న , వడ్డే రాముడు , ప్రజా నాట్యమండలి కమ్మగిరి స్వామి , సిపిఐ యూత్ నాయకులు జూటూరు మహమ్మద్ రబ్బాని , జూటూరు సర్దార్ , వడ్డే హరిదాసు , బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# దేశ సైనికుడి పై దాడి చేస్తారా?

### పోలీసులు కఠినంగా చర్యలు తీసుకోవాలి

### జవాన్ దాడి పై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం

**విశాలాంధ్రబ్యూరో-అనంతపురం:** కేవలం వాహనం అడ్డు తీయమన్నందుకు ఒక ఆర్మీ జవాన్ ను మారనాయుధాలతో దాడిచేసి గాయపరుస్తారా ?ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరం మండలం తుమ్మల గ్రామంలో జాతర సందర్భంగా ఏర్పడిన చిన్నపాటి గొడవ నేపథ్యంలో వైసిపి నేత జడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి వ్యవహరించిన తీరు మీద శ్రీరామ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సుధాకర్ రెడ్డి చేతుల్లో గాయపడిన ఆర్మీ జవాన్ సమరసింహారెడ్డిని గత అర్ధరాత్రి అనంతపురం నగరంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి, డాక్టర్లతో చర్చించి చికిత్సలు అందించడంతోపాటుబుధవారం ఉదయం పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. తుమ్మల గ్రామంలో మంగళవారం జరిగిన జాతర కార్యక్రమానికి పరిటాల శ్రీరామ్ ను స్థానికంగా ఉన్న నేతలు ఆహ్వానించారు. అయితే అక్కడ ఊరి పెద్దలంతా కలిసి వాహనాలు గ్రామంలోకి రాకూడదని ప్రజలకు ఇబ్బంది కలగకూడదని నిర్ణయించారు. కానీ జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి తన వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా ఉంచాడు. ఈ నేపథ్యంలో ఆర్మీ జవాన్ సమరసింహారెడ్డి వాహనం ఎవరిదో పక్కకు తీయమని చెప్పాడు. దీంతో అక్కడే ఉన్న కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి నన్నే వాహనం తీయమంటావా ?అంటూ గొడవకు దిగాడు. అయితే అక్కడ గ్రామస్తులు సర్ది చెప్పడంతో సమస్య అక్కడితో ముగిసింది. కార్యక్రమం ముగిసిన తర్వాత సాయంత్రం సమరసింహారెడ్డి వంట సామాన్లను ధర్మవరం తీసుకొస్తుండగా మార్గమధ్యలో కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి తన అనుచరులతో కలసి వచ్చి అడ్డుకున్నారు. అనంతరం సమరసింహారెడ్డిని తోటలోకి లాక్కెళ్లి మారుణాయుధాలతో ఇష్టం వచ్చినట్లు చితకబాదారు .అతను శరీరం పూర్తి కదలలేని పరిస్థితుల్లో ఉంది సమరసింహారెడ్డి వెంట వచ్చిన వారు పారిపోయి గ్రామస్తులకు సమాచారం అందించారు. దీంతో వారు హుటాహుటిన అక్కడికి చేరుకొని బాధితున్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో సమరసింహారెడ్డిని అనంతపురం నగరంలోని పావని ఆసుపత్రిలో చేర్పించారు. పరిటాల శ్రీరామ్ అర్ధరాత్రి రెండు గంటల వరకు ఆస్పత్రిలోనే ఉన్నారు. వైద్యులకి మెరుగైన చికిత్సలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బుధవారం ఉదయం కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు సమరసింహారెడ్డికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఒక దేశానికి సేవ చేసే ఆర్మీ జవాన్ ని చూస్తే ఎవరైనా గౌరవిస్తారని కానీ వైసీపీ నాయకులు మాత్రం ఇలా దాడులకు పాల్పడుతున్నారని శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి పై ఆరు హత్య కేసులు ఉన్నాయని ఒక పచ్చి బాలింతతో పాటు ముగ్గురిని ఒకేరోజు హత్య చేసిన దుర్మార్గుడని శ్రీరామ్ అన్నారు. ఇసుక,గుట్కా రేషన్ బియ్యం దందాలలో కామిరెడ్డి పల్లి సుధాకర్ రెడ్డి ఆరితేరి ఉన్నారని అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యే కేతిరెడ్డి పక్కన పెట్టుకుని తిరుగుతున్నారని అన్నారు. ఒక తల్లి తన ఒక్కగానొక్క కొడుకుని దేశం కోసం సైన్యంలోకి పంపిస్తే.. ఎమ్మెల్యే కేతిరెడ్డి అనుచరులు ఒక సైనికుడుని చితక బాదే పరిస్థితిలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే కేతిరెడ్డి ఏం సమాధానం చెబుతారని శ్రీరామ్ ప్రశ్నించారు. ఈ సంఘటనపై పోలీసులు సీరియస్ గా తీసుకొని కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## కూలీల హాజరు శాతాన్ని పెంచండి

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పిస్తూ కూలీల హాజరు శాతాన్ని పెంచాలని ఉపాధిహామీ ఏపీవో సంజీవ్ కుమార్ సూచించారు. బుధవారం బొమ్మనహాల్ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీవో సంజీవ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడేలా ఉపాధి పనులు చేయించాలన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి కూలీల శాతాన్ని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ రాజేష్, టెక్నికల్ అసిస్టెంట్లు రమేష్, నాగేంద్ర, బ్రహ్మయ్య, నాగరాజు, సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

**విశాలాంధ్ర-తాడిపత్రి:** గన్నెవారి పల్లె కాలనీలోని హీరో షోరూమ్ ప్రక్క సందులో రోడ్డు మరమ్మతులు చేయించినట్లు జెడ్పిటిసి వెంకట రమణమ్మ వైసిపి నాయకుడు రామ్ శేఖర్ చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో రోడ్డు గుంతపడడం వల్ల రాత్రి సమయాలలో వృద్ధులు, మహిళలు వాహనదారులు తిరగాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రమాదాలు జరిగిన దాఖలాలు కూడా ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని ప్రజలు తమ దృష్టికి తెచ్చారు. దీంతో ప్రజల కష్టాలను తమ కష్టంగా భావించి ఉడత భక్తిగా తమ సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు చేయించామని తెలిపారు. ఈ కార్య క్రమంలో వైసీపీ నాయకులు ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి, శివ,రాజా రెడ్డి, ఆనంద్, విజయ్,దస్తగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులకు కంటి పరీక్షలు

**విశాలాంధ్ర-అనంతపురం వైద్యం:** ఇండియా రెడ్ క్రాస్ సొసైటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ మరియు ఎల్.వి.ప్రసాదు ఐ ఇన్స్టిట్యూట్ సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా బాల బాలికల సంరక్షణ

కేంద్రాలలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కంటి పరీక్షలు నిర్వహించిన బాల బాలికల సంరక్షణ కేంద్రాలు అనగా శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలం జగరాజుపల్లి లోని మంగళకర ఎడ్యుకేషన్ చిల్డ్రన్స్ హెూమ్ బాయ్స్ అండ్ గర్ల్స్ లో 16 మందికి, ఎయిర్పోర్ట్ రోడ్ హ్యాపీ హెూమ్ ట్రస్ట్ 09 మందికి, కర్నాటక నాగేపల్లి హెూలీ సిటి మినిస్ట్రీ హెూమ్ లో ఒకరికి, ప్రేమ ధర్మ చారిటబుల్ ట్రస్ట్ లో ఇద్దరికి,బత్తలపల్లి లో నే ఆర్ డి టి మనో వికాస కేంద్రం లో 7 మందికి ,మెదడు పక్షపాత కేంద్రలో ముగ్గురు కు, హెచ్ ఐ వి బాధిత చిల్డ్రన్స్కు 4 గురు కు మొత్తం 42 మంది కి బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీ సత్యసాయి జిల్లా శాఖ మరియు ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ బాలబాలికల కేంద్రాలలో కంటి అద్దాలనుఉచితంగా అందజేయడం జరిగింది. మంగళకర ఎడ్యుకేషన్ ట్రష్టి ఆర్య ప్రకాష్ మేడం , ప్రిన్సిపాల్ బిందుజా మేడం , హ్యాపీ హెూమ్ ట్రస్ట్ రంజిత మేడం సంతోషం వ్యక్తం చేశారు. పిల్లలకు ఉచితంగా ఇవ్వడం వలన వారు వ్యక్తిగతంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు వెళుతారని తెలియజేయడం జరిగింది. రెడ్ క్రాస్ ఎల్వి ప్రసాద్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు రెడ్ క్రాస్ కోఆ ర్డినేటర్ బి. రమేష్, ఎల్.వి.ప్రసాద్ కోఆర్డినేటర్ రఫిక్ రూరల్ డెవల ప్మెంట్ ట్రస్ట్ బత్తలపల్లి సెంటర్స్ ఇంఛార్జిలు సిస్టర్స్ ఆగ్నెస్, క్యాథరిన్, సబితా, విద్యార్థులు పాలోన్నారు.

## భూసార పరీక్షలు తప్పనిసరి

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** గ్రామంలోని రైతులందరూ కూడా తమ పొలములోని మట్టి నమూనాలతో భూసార పరీక్షలను తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వనరుల కేంద్రం సహాయ సఙ్జాలకులు సన్నావుల్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని పోతుకుంట రైతు భరోసా కేంద్రంలో భూసార పరీక్షలు మట్టి నమూనా సేకరణ పై రైతు భరోసా కేంద్రాల గ్రామ వ్యవసాయ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. అనంతరం సన్నావుల్లా మాట్లాడుతూ పొలమనందలి మట్టి నమూనాలను భూసార పరీక్షా కేంద్రం అనంతపురానికి పంపి, పొలంలోని పోషకముల విలువలను తెలుసుకొని, దానికి అనుగుణంగా పంటలకు ఎరువులు వేసి, పంట పెట్టుబడులను తగ్గించి రైతుల నుంచి దిగుబడులు అందించాల్సినదిగా వారు తెలియజేశారు. రైతులందరికీ కూడా మట్టి నమూనాల యొక్క ప్రాధాన్యతతో వారికి అవ గాహన కల్పించాలని తెలిపారు.తదుపరి మట్టి నమూనా పరీక్షా ఫలితాలు ఖరీఫ్ కాలంలో పంటలు వేసే ముందుగా రైతులకు ఈ సమాచారాన్ని అందజేయాలన్నారు.ఆర్.బి.కె కేంద్రం నుండి 50 మట్టి నమూనాలు సేకరించి పరీక్షాకేంద్రానికి పంపాలని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమం ముసుగులో మోసం

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** జగనన్నే మా భవిష్యత్తు అనే బదులు జగనన్నే మోసం అని పెట్టుకుంటే బాగుంటుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం టిడిపి కార్యాలయంలో పల్లె విలేకరులతో మాట్లాడుతూ ఈ

నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందని ఈ కార్యక్రమం చేపట్టిందని ప్రశ్నించారు. జగన్ సంక్షేమ ముసుగులో ఇష్టానుసారం ధరలు పెంచి 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు లాక్కుంటున్నట్లు ఉందన్నారు. ఇసుక, స్టీలు, మద్యం, గ్యాస్, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచేసి నిత్యావసర వస్తువులను సామాన్యుడు కొనలేని స్థితికి తెచ్చారన్నారు. మేని పేస్టోలో పింఛను 3 వేలు అని చెప్పి మోసం చేశారని, అన్నా క్యాంటీన్ రద్దు చేశారని,సంక్రాంతి కానుక,రంజన్ తోఫా, నిరుద్యోగ భృతి ఇలా పేదలకు అందే పథకాలని రద్దు చేశార న్నారు.అప్పుల మీద అప్పులు తెచ్చి ఉద్యోగులకు నెల నెల జీతాలు ఇవ్వలేని స్థితికి ఈ ప్రభుత్వం చేరుకుందన్నారు. ఈరోజు సగటున రాష్ట్రంలో ప్రజలందరికీ తలకు 3.70 లక్షల అప్పు పడుతుందన్నారు. టిట్కో గృహాలకు నేటికీ మోక్షం లేదని, ఇప్పుడు పేదలకు ఒక సెంటు స్థలంలో ఇల్లు కట్టిస్తున్నానని చెబుతున్న ప్రభుత్వం ఎక్కడైనా పూర్తి చేసిందా అని ప్రశ్నించారు. అనుభవం లేని వాడు లారీ తోలితే ఎలా ఉంటుందో జగన్ పాలన అలా ఉందని విమర్శించారు. అధోగతి పాలైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, నాయకులు కోనంకి గంగాధర్, దారపునేని చంద్రశేఖర్, గూడూరు ఓబులేసు పాల్గొన్నారు.

## పాదయాత్రలో మహిళ నేత

**విశాలాంధ్ర - పెనుకొండ :** అనంతపురం జిల్లా తాడిపత్రి

నియోజకవర్గంలో 68వరోజు బుధవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న పెనుకొండ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్టకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ. ఆమె మండుటెండలో ఎండ వేడిమిలో లోకేష్ తో కలిసి పాదయాత్ర చేయడం ఆమె యొక్క పట్టుదల ఓర్పు సహనం మహిళలను రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదుగుతారని, నియోజకవర్గానికి చెందిన అనేక మంది లీడర్లు మరియు రాజకీయ మేధావులు ఆమెపై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. పెనుకొండ నియోజకవర్గం నుంచి ఆమెతో పాటుగా చాలామంది పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు పాదయాత్రలో పాల్గొన్నారు.

## నూతన ఉద్యోగుల సంఘం ఎంపిక

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** పట్టణములోని ప్రెస్ క్లబ్లో బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ధర్మవరం తాలూకా యూనిట్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఈ నూతన కమిటీ కార్యక్రమం జరిగిందని, జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ ఎన్నికల అధికారిగా వేమారెడ్డి ఉప ఎన్నికల అధికారిగా నూతన కమిటీని వీరి ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది. ఈ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. నూతన కమిటీలో తాలూకా కార్యవర్గం లో అధ్యక్షులుగా యు.శివయ్య, కార్యదర్శిగా వై. మహేంద్ర నాథ్, అసోసియేట్ అధ్యక్షులుగా అశోక్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె. చంద్రశేఖర్ రెడ్డి, ఎస్. జయశ్రీ, పి. మనోహర్ బాబు, ఎన్. లలితమ్మ, .ఎస్ ఓబులేసు, జిలాన్ భాష, సహకార దర్శులుగా ఏ. రంగనాయకులు, బి. రాంబో జీ నాయక్, పి. మల్లేశ్వరమ్మ ,కె.చంద్రశేఖర్, ఎం. గౌతమి, బి. శ్యామల, జే.వరప్రసాద్- ట్రెజరర్,ఈ. రమణారెడ్డి- ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారని తెలిపారు.

## ఎస్టీ రిజర్వేషన్ తీర్మానాన్ని రద్దు చేయాలి

**విశాలాంధ్ర - ఓబుళదేవరచెరువు :** వాల్మీకి బోయ, బెంతు, ఒరియా

కులాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలంటూ ఎస్టీ సంఘం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు బుధవారం ఎమ్మెల్యే దుద్దుకుంటకు వినతి పత్రం అందజేశారు. ఎస్టీ రిజర్వేషన్ను ఇతర కులాలకు వర్తింపజేస్తే ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం మండల అధ్యక్షులు రమణా నాయక్ , కార్యదర్శి గోపాల్ నాయక్, ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి యూత్ వింగ్ రాజు నాయక్, భాస్కర్ నాయక్, సత్యనారాయణ నాయక్, రత్న బాయి , గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు ఆత్మహత్యాయత్నం

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** పట్టణంలోని గిర్రాజు కాలనీలో గల రమేష్ లక్ష్మీదేవి దంపతుల కుమారుడు అయిన బాలకృష్ణ బడికి సరిగా పోవటం లేదని బుధవారం మందలించారు. ప్రస్తుతం బాలకృష్ణ మూడవ తరగతి సాయి నగర్ లోని ప్రభుత్వ స్కూల్లో చదువుతున్నాడు. మందలించినందుకు అక్కడే ఉన్న కొన్ని మాత్రలను హఠాత్తుగా మింగేశాడు. తల్లిదండ్రులు గమనించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ వైద్యులు చికిత్సను అందిస్తున్నారు.

## దాతల సహకారం మరువలేనిది

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** ఆర్డిటి సమస్త చేపట్టిన స్పందించు సహాయం

అందించు కార్యక్రమానికి దాతలు అందించిన ఆర్థిక సహాయం మరువలేనిదని సామాజిక స్ఫూర్తితో ప్రారంభమైన సేవా హుండీ కార్యక్రమం ద్వారా స్థానిక గ్రంథాలయంలో స్పందించు సాయం అందించు కార్యక్రమానికి గ్రంథాలయ అధికారి జయరాం, పాఠకులు సురేష్ బాబు, హరినాథ్ చౌదరి, మహమ్మద్, కిష్టప్ప దాతృత్వం అందించడంతో వసూలు కాబడ్డ పదివేల రూపాయల మొత్తాన్ని అర్. డి. టి సంస్థ సి. ఓ.గంగాధరకు గ్రంథాలయ అధికారి జయరాం అందజేశారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ గ్రంథాలయ పాఠకులు ఈ హుండీ ఉద్యమంలో భాగస్వాములు కావడం చాల సంతోషం అన్నారు. ఇలాంటి దాతల సహకారంతో దేశవ్యాప్తంగా ఎంతోమంది ఆదరణ లేని పిల్లల చదువులకు, పౌష్టికాహార లోపంతో తలసేమియా, రక్త మార్పిడి, సెరిబ్రల్ పాల్సి వ్యాధులతో బాధపడుతున్న అభాగ్యులకు ఆపన్న హస్తం అందిస్తున్న అర్. డి. టి. సంస్థకు, అభినందనలు తెలిపారు. మనం చేసే ప్రతి మంచి పని, ఎక్కడికి పోదు ఈ ప్రపంచంలో ఎక్కడో ఒక్కచోట అది శాశ్వితంగా ఉంటుంది అన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి

**విశాలాంధ్ర-అగళి:** రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పర్యటించి



భారతీయ జనతా పార్టీని బలపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపినట్లు కిషన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ తెలిపారు. అయన భారతీయ జనతా పార్టీలో చేరి మొదటిసారి విజయవాడ లోని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఆయనను కలిసి శాలువాతో సత్కరించినట్లు చంద్రశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా మడకశిర పర్యటనకు రావలని విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ 175 నియోజకవర్గాల్లో పార్టీ ఆదేశానుసారం తప్పకుండా పర్యటన చేస్తారని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారథి, కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్, హిందూపురం పట్టణ అధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకో

**విశాలాంధ్ర-పెనుకొండ :** పెనుకొండ నందు బుధవారం సవితమ్మ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మంగళవారం పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ చేసిన వ్యాఖ్యలకు బుధవారం వీరు శంకర్ నారాయణ పై ఘాటుగా వ్యాఖ్యానించారు. సవితమ్మ కులం గురించి ఇంకొకసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే పెనుకొండ నుంచి ధర్మవరంకు తరిమి తరిమి కొడతాం తస్మాత్ జాగ్రత్త నీకి ఏమైనా సిగ్గు, శరం, రోషం ఇంకా ఏమైనా ఉంటే ధర్మవరంలో రాజకీయం చేసి అక్కడ పోటీ చేయగలవ నీ సొంత ఊరిలో కనీసం ఫ్లెక్సీ కట్టుకోలేని నిస్సహాయ రాజకీయ నాయకుడివి నీవు పెనుకొండలో వచ్చి అందర్నీ విమర్శించడం చూస్తూ ఉంటే గురిగింజ సామెత కనబడుతుందని, మీ పార్టీలో ఉన్న కులాల కుమ్ములాటలు గురించి తిరిగి చూసుకోండి, నీ మంత్రి పదవి తొలగించి ఉషశ్రీ రెడ్డి రెడ్డి సామాజికవర్గం నికి మంత్రి పదవి ఇచ్చినపుడు జగన్ మోహన్ రెడ్డి ని ఎందుకు ప్రశ్నించలేకపోయావు ఎమ్మెల్యే శంకర్నారాయణ, శింగనమల లో షెడ్యూల్ కులాల రిజర్వేషన్ లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా జొన్నల గడ్డ పద్మావతి సాంబశివారెడ్డి (రెడ్డి సామాజికవర్గం) ఇచ్చినపుడు ఎందుకు ప్రశ్నించలేకపోయావు ఎమ్మెల్యే శంకర్నారాయణ మీ పార్టీలో కురుబ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేస్తున్న కోటి బాబు భార్యది ఏ కులం రెడ్డి కులం కాదా, కురబ సామాజిక వర్గానికి చెందిన 14 శాఖలకు తెదేపా మంత్రి గా పనిచేసిన కురబ రామచంద్ర రెడ్డి కురబ గాయిత్రమ్మ కుమార్తె సవితమ్మ కు

ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తుంటే ,ఓడిపోతాననే భయం తో శంకర్నారాయణ కి ఓటమి దిగులుతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నావు, ప్రజలంతా గమనిస్తున్నారు. మీ వంకరమాటలను, నువ్వు కురుబ కులస్తుడు అంటావు నువ్వు ఎమ్మెల్యే అయ్యావు మంత్రి అయ్యావు నియోజకవర్గంలో గాని, రాష్ట్రంలోని ఎక్కడైనా ఒక కనకదాసు విగ్రహాన్ని అయిన కూడా విరాళం చేశావా, ఒక కురుబ కులస్తుడికైనా ఆదుకున్నావా శంకర్ నారాయణ. జిల్లాలోనూ చాలా చోట్ల కనకదాసు విగ్రహాలను విరాళంగా ఇచ్చిందేది సవితమ్మ నియోజకవర్గంలో చాలా చోట్ల కురువ సంఘం మీటింగ్ జరిపి ఆ వేదికను పంచింది కూడా సవితమ్మ గారే, నీకు చేతనైతే వచ్చే ఎన్నికల్లో సవితమ్మ పై రాజకీయంగా ఎదుర్కో అంతే కానీ కులంపై ఇంకోసారి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి రాంపురం పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు,గుట్టూరు,మాజీ సర్పంచ్, సూర్యనారాయణ, ఆడ దాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ వైస్ సర్పంచి సుబ్రహ్మణ్యం,త్రివేంద్ర నాయుడు బాబుల్ రెడ్డి, కౌన్సిలర్ గీతా హనుమంతు, మారుతి,వాసుదేవరెడ్డి,మణికంఠ ,వెంకటేష్ వీరచిన్న మంజు,పాల్గొన్నారు.

## ఈ బీసీ నేస్తం రెండవ విడత విడుదల

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** సత్యసాయి జిల్లాలో ఈ బీసీ నేస్తం పథకం క్రింద 16,462 మంది లబ్ధిదారులకు 24.70 కోట్లు లబ్ధి చేకూరిందని కలెక్టర్ పి. అరుణ్ బాబు తెలిపారు. బుధవారం ప్రకాశం జిల్లా మార్కాపురం నుంచి వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం పథకం క్రింద 45 నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న అర్హులైన అగ్రవర్ణాలకు చెందిన అక్క చెల్లెమ్మలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ తో పాటు డిఆర్ఓ కొండయ్య స్థానిక ప్రజాప్రతినిధులు తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి అక్కడ బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి ఒక్కొక్కరికి 15 వేలు రెండవ విడత క్రింద నిధులు మంజూరు చేశారన్నారు. అగ్రవర్ణాలకు చెందిన ఆర్థికంగా వెనుకబడిన పేద మహిళలకు వారి జీవనోపాధి మెరుగుపరుచుకునేందుకు 45 వేల రూపాయలు మంజూరు

చేయడం జరుగుతుందన్నారు. ఈ ఆర్థిక సహాయాన్ని పేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మొదట విడత లో 24.04 కోట్లు మంజూరు కాగా రెండో విడతలు ఇప్పుడు 24.70 కోట్లు మంజూరు అయిందన్నారు.అనంతరం కలెక్టర్,అధికారులు,ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు. మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, వైస్ చైర్మన్లు శ్రీలక్ష్మి, తిప్పన్న, ఫుడా చైర్పర్సన్ లక్ష్మీనరసమ్మ, బీసీ కార్పొరేషన్ ఎఇఓ ఆర్ విజయలక్ష్మి మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలి

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** హౌసింగ్ లేఅవుట్లలో లబ్ధిదారులందరికీ మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నూతన కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టర్ పోతుల నాగేపల్లి లే అవుట్ లలో నిర్మాణాల ను వారు ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రస్తుతం మాకు నీటి కొరత, విద్యుత్ కొరత అధికంగా ఉందని, వెంటనే సమస్యను పరిష్కరించాలని వారు విన్నవించుకున్నారు. తదుపరి కలెక్టర్ అధికారులతో సమస్యను వెనువెంటనే పరిష్కరించాలని వారు ఆదేశించారు. నిర్లక్ష్యం లేకుండా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటి నిర్మాణం పూర్తి అయ్యేవరకు అధికారులదే బాధ్యత అని తెలిపారు. మొత్తం ఇళ్లల్లో చాలావరకు పునాదులకే ఎందుకు పరిమితమయ్యాయని? కారణాలు ఏంటి అని వారు హౌసింగ్ అధికారులను ప్రశ్నించారు. పునాదులు పూర్తిచేసిన వారితో మాట్లాడి త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు రాకుండా చూడాలని, పేదవాని సొంతింటి కల నిజమయ్యేలా

నిరంతరం అధికారులు శ్రద్ధ వహించాలని తెలిపారు. తదుపరి పట్టణంలోని మార్కెట్ యార్డులో జిల్లాకు కేటాయించిన ఈవీఎం గోడౌన్ గదులను వారు పరిశీలించారు. అన్ని గదులు జిల్లాకు అనుకూలంగా ఉండేలా చూడాలని, గోడౌన్ విషయంలో ఏదైనా సమస్యలు వచ్చిన యెడల నాకు సమాచారం అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ భవాని శంకర్, హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, హౌసింగ్.ఈ ఈ.. చంద్రశేఖర్, ఆర్డిఓ తిప్పే నాయక్, ఇంచార్జ్ తహసిల్దార్ యుగేశ్వరి దేవి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, హౌసింగ్ డిఇ మునీశ్వర నాయుడు, ఏఈ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ కు పరామర్శ

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** మండల పరిధిలోని తుమ్మల గ్రామంలో ఆర్మీ జవాన్ అయిన సమరసింహారెడ్డిని మంగళవారం అర్ధరాత్రి సమయంలో జడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి తన అనుచరులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. సమాచారాన్ని అందుకున్న టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అనంతపురం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుని పరామర్శించి, ధైర్యం చెప్పారు. అనంతరం నాణ్యమైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు. తదుపరి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ బాధితుని తండ్రి తెలుగుదేశం పార్టీ నాయకుడు కావడం నేరమా? నన్ను ఆ గ్రామానికి ఓ దైవ కార్యక్రమం పైన ఆహ్వానించేందుకు గాను గ్రామములో కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి కారును తీయమని అడిగినందుకు దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని వారు మండిపడ్డారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అరాచకాలు, ఆక్రమణలు, దాడులు ఎక్కువయ్యాయని. ప్రజలు గమనిస్తున్నారని, దౌర్జన్యం ఇకముందు సా గనివ్వమని వారు హెచ్చరించారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని, ఎల్లప్పుడూ తాము అండదండలుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**విశాలాంధ్ర-రొళ్ల:** మండలంలోని హెొట్టేబెట్ట గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపాల్యం తాండ గ్రామంలో బుధవారం మా నమ్మకం'నువ్వే జగన్- జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంను వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తు ఈ పథకాలు లబ్దిపొందిన వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి బుక్లెట్లు స్టిక్కర్లు, రసీదులు ఇచ్చి వారి నుండి సంతోషకరమైన సమాచారాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల జేసీసీ కన్వీనర్ రంగసపల్లి నాగేంద్ర, సచివాలయ జేసీసీ కన్వీనర్ లు ఆంజనేయులు, కల్లురోప్పం రంగనాథ్, వాలంటీర్లు చంద్రనాయక్, మహదేవ్, వైకాపా నాయకులు బొమ్మన్న, ఆనంద్ నాయక్ పాల్గొన్నారు.

**విశాలాంధ్ర - హిందూపురం:** హిందూపురం రూరల్ పరిధిలోని చెపులూరు గ్రామ పంచాయతీ నందు బుధవారం జగనన్నే మా భవిష్యత్తు - జగనన్నేమా నమ్మకం కార్యక్రమని చౌళూరు మధుమతి రెడ్డి, సర్పంచ్ సంజప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి గడపగడపకు తిరిగి వారికి వివరిస్తూ ప్రజా స్పందన తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ రామాంజి, ఎంపిటీసీ కృష్ణవేణి, సింగల్ విండో రంగనాథ్, ఎక్ససర్పంచ్ రాజు, వైయస్సార్ యూత్ నాయకులు లోకేష్ రెడ్డి, శ్రీదేవి, జాహురుదిన్, నిజాం, అమీర్, మూర్తుజా, పీ యస్. రామాంజి, మబ్బుబ్బాషా, జూల్లప్ప, సిద్దిక్, సురేష్, గంగాధరప్ప, వాసు, ప్రకాష్, రామకృష్ణ తోపాటు పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

**విశాలాంధ్ర - ఓబుళదేవరచెరువు :** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించామని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. మండలంలోని మారేవాండ్లపల్లి, బాబాసాహెబ్ పల్లి గ్రామాల్లో బుధవారం గడప గడపకు మనం ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చెపట్టారు. ఇంటింట కళయ తిరుగుతూ సంక్షేమ పథకాల బుక్ లెట్లను లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే ప్రజలతో ఆరాతీసారు. బాబాసాహెబ్ పల్లిలో గ్రామస్తులు ఎమ్మెల్యే దుద్దుకుంటకు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరో మారు గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ పోలప్ప, జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, వైసీపీ మండల కన్వీనర్ మద్దే రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, సర్పంచు గోవిందు, ఎంపిటిసి-2 వెంకటేష్, అగ్రి అడ్వైజ్ కమిటీ చైర్మన్ లక్ష్మీ రెడ్డి, మైనారిటీ రాష్ట్ర నాయకులు తుమ్మల షామీర్ భాష, మైనారిటీ వక్ఫ్ బోర్డ్ జిల్లా సభ్యులు జౌవులి బాబా, తుమ్మల బాబా, డీలర్ రమేష్, ప్రభాకర్ నాయుడు, ఎం ఎం భాష, రాజు,రాజేష్, ఆనందరెడ్డి, మధు, ఆరీఫ్ ఖాన్, జానీబాషా, చెన్నారెడ్డి, భారతీ సిమెంట్ రఫీ, జానీ భాషా, తుమ్మల ఇదాయతుల్లా, ఏపీఎం రమణప్ప పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం

**విశాలాంధ్ర-హిందూపురం:** నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలయన్స్

న్యూఢిల్లీ వారు జాతీయ స్థాయిలో డిసెంబరు 22న నిర్వహించిన పరీక్షల్లో పాంచజన్య బ్రిలియంట్స్ హై స్కూల్ కు చెందిన విద్యార్థి పాల్గొని ద్వితీయ స్థానం సాధించింది. ఈ మేరకు బుధవారం పాఠశాలలో విద్యార్థి రేణు ప్రియను పాఠశాల అద్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు, ఎన్ 'ఐఎస్ ఎ వారు పొంపిన క్యాష్ అవార్డు, షీల్డ్ లను అందించారు. ఈ సందర్భంగా పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రేణు ప్రియ పాల్గో దం జరిగింది. ఈ పరీక్ష మంచి ప్రతిబా కనబర్చి ద్వితీయ స్థానం సాధించడం సంతోషంగా ఉందన్నారు. పాఠ శాలలో విధ్యతో పాటు వివిధ పోటీ పరీక్షలకు పాఠశాల స్థాయి నుంచే తమ పాఠశాల ఉపాద్యాయులు విద్యార స్థలకు శిక్షణ ఇవ్వడంతో అన్ని పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ నందకుమార్, ఎఓ భాస్కర్, హెచ్ఎం గాయిత్రి, ఎహెచ్ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**విశాలాంధ్ర - పుట్టపర్తి :** మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య,

ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు ఉద్యోగ, కార్మిక, సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం కార్మికులు హనుమాన్ టెంపుల్ సర్కిల్ లో మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా పారిశుధ్య కార్మికులు విధులకు హాజరు కానందున పట్టణంలో పారిశుధ్యం లోపించిందన్నారు. ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో దుర్గంధం వెదజల్లుతోందన్నారు. దీనికి తోడు డ్రైనేజీ కార్మికులు ఇంజనీరింగ్ కార్మికులు సైతం సమ్మెకు సిద్ధమవుతున్నారన్నారు. వీధిలైట్లు, డ్రైనేజీ, త్రాగునీరు సరఫరా ఇవన్నీ ఆగిపోతాయని హెచ్చరించారు. మూడు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని, 8 నెలల పీఎఫ్ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చిన అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోలేదన్నారు. ధర్నా నిర్వహించి అనంతరం మానవహారంతో నిరసన తెలపడం జరిగిందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వివిధ రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పైపల్లి గంగాద్రి, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జనసేన నాయకులు తిరుపతేంద్ర, అబ్దుల్ అబు, టి ఎన్ టి యు సి నాయకులు రామంజి, పాపా రెడ్డి, కొండకుమార్ల రాము, బిజెపి నాయకులు జ్యోతి ప్రసాద్, సిపిఐ నాయకులు ఆంజనేయులు, గౌస్ లాజాం, మున్సిపల్ సంఘం నాయకులు గోవిందు, పెద్దన్న, ఇంజనీరింగ్ కార్మికులు నాగార్జున, నరసింహులు, నరసింహ, రమణ పాల్గొన్నారు.

## యోగేశ్వర్నేత సేవలు అనన్యం

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** జ్యోతిష్య రంగంలో సేవా పురస్కారములు

అందుకొని విశేష సేవలు దాసరి యోగేశ్వర్నేత అందించడం శుభదాయకమని అభయ హస్తా సేవాసమితి గౌరవాధ్యక్షులు సోలిగాల్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని సాంస్కృతిక మండలి లో జ్యోతిష్య నిమారాలజీ రంగాలలో విశేష సేవలు అందించిన దాసరి యోగేశ్వర్ నేతను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణానికి చెందిన దాసరి యోగేశ్వర్ నేత ఈటీవీలో నెల్లూరు జిల్లాలో విశ్వంబరా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాలు అందుకోవడం సంతోష్దాయకమన్నారు. అంతేకాకుండా జ్యోతిష్య రంగాలలో వినూత్న కార్యక్రమాలను చేపడుతూ పలువురికి ఆదర్శంగా నిలవడంతో పాటు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటంలో చేస్తున్న కృషి అభినందనీయమని వారు తెలిపారు. సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్, అభయ హస్తా సేవాసమితి అధ్యక్షులు బాలం శ్రీనివాసులు, బండారు ఆదినారాయణ,యుగంధర్, విశ్వహిందూ పరిషత్తు జిల్లా అధ్యక్షులు పులిచెర్ల వేణుగోపాల్,దాసరి మంజునాథ్, మాయకుంట్ల సత్యనారాయణ, బాలం విశ్వనాథ్, దుషా రామకృష్ణ,బాలం ఆదిశేషు, పూజారి లక్ష్మీనారాయణ, పామిశెట్టి వెంకటేశులు,పెరుమాళ్ళ, రఘునాథ్ పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్

సర్కిల్ వద్ద ఉన్న సవితమ్మ కార్యాలయం నందు 5 రూపాయలకే 52 వరోజులుగా ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ వద్ద భోజనం ఏర్పాటుచేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ. ఆమె పేద ప్రజల కోసం తన సొంత ఖర్చులతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం బీదలకు రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేయడం అలాగే తెలుగుదేశం పార్టీ యొక్క ఆకాంక్షను నెరవేర్చడం సేవా కార్యక్రమాలు చేయడం వలన అధికార పక్ష పార్టీ నాయకులు ఆమెపై లేనిపోని మాటలతో మానసిక ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడానికి అధికార పక్ష నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడటం మంచిది కాదని, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ ప్రసాద్, వాసుదేవ రెడ్డి, బాబుల్ రెడ్డి,శ్రీరామ్ యాదవ్,త్రివేంద్ర, మారుతి తెలిపారు.